## మానవత్వం..చరితార్థం

వేలికొసలతో
ప్రపంచాన్ని చుట్టివస్తున్నా
నడవగలిగే దూరంలోని
ఆప్యాయతని అనుభూతించలేకపోతున్నావు.
జవసత్వాలు..రక్త మాంసాలూ వుంటే చాలు
సంపాదించే యంత్రానివే!
ఆనాటి హరిశ్చంద్రుడు
పెళ్ళాన్ని..పిల్లాడ్ని అమ్మకానికి పెట్టినట్టు
నీ సొత్తు కాకపోయినా పంచ భూతాలనీ
పంపకం చేయడం..
వసుధైక కుటుంబపు ఆనందాన్ని పొందకపోయినా
దాయాదుల గొడవలు
అడుగడుగునా రక్తపు మరకలు!
మనిషికి మనిషి తోడన్నది ఒకప్పటి మాట
తోడేలన్నది నేటి నిజం.
మనసుని ముక్కలు చేయడంతప్ప
పన్నీరు చల్లడమెక్కడున్నది?
బంధాల్లోని డొల్లతనం
బాధ్యతల్లో నిష్క్రియాతత్వం
ఆధ్యాత్మికత్వంలో దాగున్న కపటత్వం
నేతిబీర ప్రజాస్వామ్యం
ఎక్కడ చూసినా మిధ్యాబింబాలే!
సర్వత్రా పరచుకున్న ఎండమావులే!!
మానవుడే మహనీయుడన్నది
ముందు ముందు ఓ చారిత్రక ఆధారంగా
చూడవలసినదేనా?
మానవజాతి ఉనికికి
భ్రష్టత్వం ఓ ఉదాహరణగా నిలవవలసినదేనా?
వద్దు మనకి రాక్షసత్వం కొలమానం కాదు
దైవత్వం చిరునామా కావాలి!
అలాంటి రోజు మనజీవితంలో
చూడగలిగితే చాలు
ఈ జన్మ చరితార్థమైనట్టే!

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

"ఈ కవిత నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..మరో పత్రిక పరిశీలనలో లేదు. ప్రసారం కాలేదు"


**చిరునామా:**

**ఫ్లాట్ నం:B-40**

**రోడ్ నం:4**

**జె జె నగర్**

**సైనిక్ పురిపోస్ట్**

**సికింద్రాబాద్**

**500 094**
**సెల్: 9393981918**